


# రాయబారం.. విఫలం!



- కవితతో ఫలించని కేసీఆర్ దూతల చర్చలు
- కేసీఆర్ ఆదేశాలతో కవిత నివాసానికి దామోదరరావు,గండ్ర మోహనరావు
- 3 గంటలపాటు కొనసాగిన చర్చలు
- పార్టీకి, కుటుంబానికి నష్టమంటూ వివరణ
- ఫోన్లో మాట్లాడిన కేసీఆర్ తొందరపడొద్దని కవితకు సూచన
- పార్టీలో తన పరిస్థితి ఏమిటో ఇప్పుడే స్పష్టం చేయాలని పట్టుబట్టిన కుమార్తె
- లేకపోతే తన దారి చూసుకుంటానన్న కవిత

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం జరిపిన రాయబారం విఫలమైందా!? వరుసగా రెండు సార్లు రాయబార ప్రయత్నాలు చేసినా.. ఆమె ఏమాత్రం మెత్తబడలేదా!? పార్టీలో తన ప్రాధాన్యం.. పార్టీ అధికారంలోకి వస్తే తన పరిస్థితిపై ఇప్పుడే స్పష్టత ఇవ్వాలని పట్టుబట్టారా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి అత్యంత విశ్వసనీయ వర్గాలు. పార్టీలో తన పరిస్థితిపై ముందే స్పష్టత ఇవ్వాలని, లేకపోతే తన దారి తాను చూసుకుంటానని కాస్త ఘాటుగానే స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో కేసీఆర్‌కు కవిత లేఖ రాయడం, ఆమె అమెరికాలో ఉన్నప్పుడు అది బహిర్గతం కావడం.. దానిని తానే రాశానని స్పష్టం చేసిన కవిత.. కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాలే దానిని లీకు చేశాయని తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ఆదివారం కేటీఆర్‌ను పిలిపించుకుని కేసీఆర్ సంప్రదింపులు జరిపారు. కవిత వ్యవహారాన్ని ఓ కొలిక్కి తీసుకురాకుంటే మరింత నష్టం తప్పదన్న భావనకు వచ్చి.. సోమవారం ఆమె వద్దకు రాయబారం పంపారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో పార్టీ దూతలు కవిత నివాసానికి వచ్చారు. తొలుత, కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు, బీఆర్ఎస్ ఎంపీ దివికొండ దామోదర రావు సోమవారం మధ్యాహ్నం కవిత నివాసానికి చేరుకున్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు సంప్రదింపులకు వచ్చానని ఆయన కవితకు స్పష్టం చేసినట్లు జాగృతి వర్గాలు తెలిపాయి. కొంతసేపు చర్చించిన తర్వాత ఆయన వెళ్లిపోయారు. అనంతరం, పార్టీ లీగల్ సెల్ బాధ్యతలు చూసే గండ్ర మోహన్‌రావు కవిత నివాసానికి చేరుకున్నారు. ఆయన కూడా కొంతసేపు మాట్లాడి.. వెళ్లిపోయారు. కేసీఆర్ పంపిన ఇద్దరు దూతలూ ఒకరి తర్వాత మరొకరు కవితతో మాట్లాడారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు దాదాపు మూడు గంటలపాటు ఈ సంప్రదింపుల ప్రక్రియ నడిచినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. దివికొండ దామోదర రావు, గండ్ర మోహనరావు ఇద్దరికీ కూడా కేసీఆర్ కుటుంబంతో బంధుత్వం ఉన్నట్లు పార్టీలోని సీనియర్ నేతలు చెబుతున్నారు. అందుకే వారిని సంప్రదింపుల కోసం పంపినట్లు సమాచారం.

తాజా రాజకీయ పరిణామాలు, అంతర్గత విభేదాల కారణంగా పార్టీకి జరిగే నష్టం వంటి విషయాలతోపాటు ఎవరికి వారుగా ఉంటే ఎదురయ్యే సమస్యలపై అధినేత కేసీఆర్ చేసిన సూచనలను వారు కవితకు వివరించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. చర్చల్లో భాగంగా కేసీఆర్‌తోనూ ఫోన్‌లో మాట్లాడించినట్లు విశ్వసనీయ వర్గాలు వివరించాయి. పదవులు, హోదాల విషయంలో తొందరపడవద్దని ఆమెకు కేసీఆర్ సూచించినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అయినా, కవిత మెత్తబడలేదని జాగృతి వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రధానంగా రెండు, మూడు అంశాలపై కవిత చాలా పట్టుదలగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే కేటీఆరే ముఖ్యమంత్రి అవుతారని, అప్పుడు తన సంగతేంటని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కేటీఆర్ సీఎం అయితే పార్టీలో గానీ, ప్రభుత్వంలోని గానీ తనకు ఇచ్చే హోదా ఏమిటో ఇప్పుడే స్పష్టత ఇవ్వాలని కవిత పట్టుబట్టినట్లు జాగృతి వర్గాలు వెల్లడించాయి.

## వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే
# ఏసీబీ నోటీసులు

- ఇబ్బందులెన్ని పెట్టినా కేసీఆర్ సైనికులు నిలబడగలరు: కవిత
- ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే కేటీఆర్‌కు నోటీసులు
- రేవంత్‌రెడ్డి రాజకీయ క్రీడలో భాగంగానే ఈ నోటీసులు జారీ
- కేసీఆర్ సైనికులు తట్టుకొని నిలబడగలరన్న కవిత



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిందని ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ క్రీడలో భాగంగానే ఈ నోటీసులు జారీ చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. తమ పార్టీ నాయకులకు వరుసగా నోటీసులు జారీ చేయడాన్ని రాజకీయ దురుద్దేశంగా ఆమె 'ఎక్స్'లో అభివర్ణించారు. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నించినా, కేసీఆర్ సైనికులు తట్టుకొని నిలబడగలరని కవిత స్పష్టం చేశారు.

## తెలంగాణలో
# ఉప ఎన్నికలు ఖాయం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- 200 జెట్‌స్పీడ్‌తో బీఆర్ఎస్‌గెలవడం ఖాయం
- దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని నమ్మి బోల్తాపడ్డారు
- ఇంకా ఎన్నాళ్లీ దరిద్రమని బాధపడుతున్న ప్రజలు

8




**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు కేటీఆర్. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని

## దుండిగల్‌లో 19 ఎకరాల సర్‌ప్లస్ సీలింగ్
# ల్యాండ్ స్వాహా

- రూ. 200కోట్ల విలువైన సీలింగ్ భూమి స్వాహా
- మాజీ మంత్రి ,ఎమ్మెల్సీ పాత్రపై చర్యలు తీసుకోవాలి
- స్థానిక ఎమ్మెల్సీ సహకారంతో నిబంధనలకు విరుద్ధంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మార్వో భూపాల్, పద్మ పియా,ఆర్డీఓ మల్లయ్య ఉత్తర్వులు
- నలుగురు ఎన్ఆర్ఐలపై దుండిగల్ పోలీసుస్టేషన్ కేసు నమోదు
- సీలింగ్ భూమి కబ్జాలపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- ప్రైవేట్ వ్యక్తులకు చెందే విధంగా అప్పటి ఆర్డిఓ మల్లయ్య ప్రోసిడింగ్
- ప్రజావాణిలో ఆర్డీఓ హరిప్రియకు ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్ టీమ్

8





# అన్ని దానాలలో మిన్న అన్నదానం: రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత

### ఆర్యవైశ్యులు సామాజిక సేవతోపాటు రాజకీయంగా ఎదగాలి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి:** మే 26: అన్ని దామాలలోకెల్లా అన్నదానం మిన్నా అని, అన్నదానం చేయడం అభినందనీయమని, ఆర్యవైశ్యులు సామాజిక సేవతోపాటు, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత పేర్కొన్నారు. సోమవారం అల్వాల్ పట్టణంలో అల్వాల్ మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నాని అన్నదానం అనడం కాదని, అన్న ప్రసాదం అని అనాలని ఉన్న ప్రసాద వితరణగా భావించాలని వెల్లడించారు. అదేవిధంగా ఆర్యవైశ్యులు, మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా చందా నాగభూషణం, మండల అధ్యక్షుడు మంచాల రవీందర్, జనరల్ సెక్రెటరీ గుండా జగ్గయ్య, కోశాధికారి ఉప్పల నరేందర్, ఎం రమాదేవి, ఎం మాధవి, టీ రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్‌ను శాంతియుతంగా నిర్వహించాలి

### బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి

### బాలానగర్ డివిజన్ స్థాయిలో నిర్వహించిన మత సామరస్య సమావేశం

### పండుగ సందర్భంలో ప్రజలు పోలీసులకు సహకరించాలి

**కూకట్‌పల్లి మే 26, (నవభూమి ప్రతినిధి) :** బక్రీద్ పండుగను శాంతియుతంగా, మతసామరస్య భావనతో నిర్వహించుకోవాలని బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం బాలానగర్ డివిజన్ స్థాయిలో మతసామరస్య సమావేశం నిర్వహించగా, హిందూ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...ప్రతి పండుగను మతసామరస్యంతో జరుపుకుంటూ, ఒకరిపై మరొకరు గౌరవభావం కలిగి ఉండాలన్నారు. ప్రజల సహకారంతోనే సమాజంలో శాంతి, భద్రత నిలదొక్కుకుంటాయిని, పండుగ సందర్భంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పండుగ నేపథ్యంలో తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో సనత్‌నగర్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాసులు, బాలానగర్ ఎస్‌హెచ్‌ఓ టి. నరసింహారాజు, జగద్గిరిగుట్ట ఎస్‌హెచ్‌ఓ, జీడిమెట్ల డీఐలు పాల్గొన్నారు.





# హైదరాబాద్‌లో జియోస్టార్ ఎంటర్ టైన్‌మెంట్జనల్ రోడ్ షో







**ఖైరతాబాద్ మే 26 (నవభూమి ప్రతినిధి):** హైదరాబాద్: తెలుగు ప్రేక్షకులు, దక్షిణాదిలోని అడ్వర్టైజింగ్ కమ్యూనిటీకి మరింత చేరువయ్యే దిశగా జియోస్టార్ ఎంటర్ టైన్ మెంట్ తమ తొలిదశ రీజనల్ రోడ్ షోను హైదరాబాద్ లో నిర్వహించింది. ప్రాంతీయ కంటెంట్ శక్తి సామర్థ్యాలను చాటి చెప్పేందుకు, వినియోగదారుల అభిప్రాయాలను షేర్చేసుకునేందుకు, టీవీ మరియు డిజిటల్ మాధ్యమాలవ్యాప్తంగా ఆకట్టుకునే కంటెంట్ తో బ్రాండ్ లకు మరింత ప్రాచుర్యం లభించేలా చూడటంలో నెట్ వర్క్ ఏ విధంగా తోడ్పడుతోందనేది తెలియజెప్పేందుకు వివిధ నగరాలవ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాలకు జియోస్టార్ దీనితో శ్రీకారం చుట్టింది.స్థానిక సంస్కృతులు, మారుతున్న కస్టమర్ల అభిరుచుల మేరకుమేముఆకట్టుకునేస్టోరీలనురూపొందిస్తున్నాము. స్టార్ మా చానల్స్ మరియు జియోహాట్ స్టార్ లోని మా తెలుగు కంటెంట్ కి వస్తున్న ఆదరణ అనేది ప్రాంతీయంగా ఆడియన్స్ తో మేము ఏర్పర్చుకున్న పటిష్టమైన అనుబంధాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ రోడ్ షోతో మా భాగస్వాములను నేరుగా కలిశాం. ప్రాంతీయ విశేషాలను పంచుకున్నాం. అలాగే జియోస్టార్ తోఒనగూరే అపరిమితమైన ప్రయోజనాల గురించి వివరించాం” అని జియోస్టార్ హెడ్(రెవెన్యూ, ఎంటర్ టైన్ మెంట్ %ఠ% ఇంటర్నేషనల్) అజిత్ వర్గీస్ తెలిపారు,రోడ్ షోలో భాగంగా టీవీ, డిజిటల్ మాధ్యమాలవ్యాప్తంగా నెట్ వర్క్ యొక్క కంటెంట్ వ్యూహం, పనితీరు విశేషాలు, విజయగాథలు మొదలైనవి వివరించబడ్డాయి. మార్కెట్ పై గల అవగాహన, సందర్భోచితమైన సందేశాన్ని భారీ స్థాయిలో ప్రజలకు చేరవేయడంలో జియోస్టార్ కి ఉన్న అనుభవంతో బ్రాండ్లు ఏ విధంగా గరిష్ట ప్రయోజనాలు పొందగలవనేది ఈ కార్యక్రమం తెలియజేసింది.

యాక్టర్, హోస్ట్ శ్రీముఖి, బిగ్ బాస్ ఫేమ్ అవినాష్ స్టార్ మా ఫేమ్. ప్రభాకర్,. ఆమని,. నేత్ర, . అర్జున్ కల్యాణ్,. నిరుపమ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నా ప్రస్థానంలో కీలక భాగంగా నిల్చిన వారిని కలవడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించే విషయం. స్టార్ మా, బిగ్ బాస్ లాంటి షోలు హైదరాబాద్ లో వినోద సంస్కృతిని కొత్తగా తీర్చిదిద్ది, మమ్మల్ని ప్రజలకు మరింత చేరువ చేశాయి. ప్రాంతీయ కంటెంట్ ఎంత ప్రభావవంతమైనదో చూస్తుంటే అద్భుతంగా అనిపిస్తోంది’ అని శ్రీముఖి తెలిపారు,జియోస్టార్ తెలుగు ఎంటర్ టైన్ మెంట్పోర్ట్ ఫోలియోలోని స్టార్ మా, స్టార్ మా హెచ్ డి, స్టార్ మా మూవీస్ ఎస్ డి మరియు హెచ్ డి, స్టార్ మా గోల్డ్, స్టార్ మా మ్యూజిక్ మరియు జియోహాట్ స్టార్ మొదలైనవి ప్రతి నెలా ప్రాంతీయంగా 90 శాతం మందికి చేరుకుంటున్నాయి. ప్రైమ్ టైమ్ లో గుండె నిండా గుడి గంటలు, కార్తీక దీపంలాంటి ఫిక్షన్ షోలతో పాటు ఇస్మార్ట్ జోడీ సీజన్ 3, కిరాక్ బాయ్స్ ఖిలాడీ గర్ల్స్ లాంటి నాన్-ఫిక్షన్ కంటెంట్ కి భారీగా వ్యూయర్ షిప్ ఉంటోంది, బిగ్ బాస్ లాంటి కంటెంట్ 7.5 కోట్ల వ్యూయర్లకు, (తెలుగు మాట్లాడే మార్కెట్లో 84 శాతం మందికి) చేరువయ్యింది, జూన్ 28న ప్రవేశపెట్టబోయే రియాలిటీ షో కుక్ విత్ జాతిరత్నాలతో ప్రోగ్రామ్ ల లైనప్ మరింత పటిష్టం కానుంది,98 శాతం టీవీ వినియోగం, పట్టణ-గ్రామీణ ప్రాంతాల్లో వినియోగాల్లో అత్యంత తక్కువ అంతరాలతో, దక్షిణాదిలో టీవీ ఏ విధంగా అగ్రస్థానంలో కొనసాగుతోందనేది వినియోగదారులపై నిర్వహించిన అధ్యయన నివేదికలో వెల్లడైంది. స్టార్ మా చానల్స్ ప్రతి నెలా తెలుగు మాట్లాడే వారిలో 90 శాతం మందికి చేరుకుంటున్నాయి, ప్రజల్లో తమ గురించి అవగాహన పెంచుకునేందుకు బ్రాండ్స్ కి ఇది విశిష్టమైన అవకాశంగా నిలుస్తుంది. 24,000 గంటల పైగా తెలుగు ఎంటర్ టైన్ మెంట్ 1,800 పైచిలుకు టైటిల్స్ తో జియోహాట్ స్టార్ కు దేశంలోనే అత్యధిక స్థాయిలో తెలుగు కంటెంట్ లైబ్రరీ ఉంది. తెలుగు మాట్లాడే మార్కెట్లలో ప్రభావవంతంగా ప్రజలకు చేరువ కావాలని కోరుకుంటున్న బ్రాండ్లకు స్మార్ట్ కంటెంట్ మరియు భారీ విస్తృతి గల జియోహాట్ స్టార్ కీలక గమ్యస్థానంగా నిలవగలదు. సీఎంఆర్ షాపింగ్ మాల్, మహారాణి దాల్ మిల్, అంబికా ఆరోమా, స్నేహా ఫ్రెష్ చికెన్, కెఫే నిలోఫర్, మొదలైన బ్రాండ్లు వ్యూహాత్మకమైన, ఒక మోస్తరు పెట్టుబడులతో స్టార్ మా మరియు జియోహాట్ స్టార్ ద్వారా గణనీయంగా ప్రచార ప్రభావాన్ని దక్కించుకున్నాయి. భారీ ఫలితాలు సాధించేందుకు భారీగా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదనడానికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

## బహుదూర్‌పల్లి డబుల్ బెడ్‌లో సొసైటీ పేరుతో లబ్ధిదారుల నుంచి

# డబ్బుల వసూళ్లు,అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- జిల్లా కలెక్టర్‌కు, జిల్లా సహకారసంఘంఅధికారి వెంకట్ రెడ్డికి ఫిర్యాదు



**మేడ్చల్ - (నవభూమి బ్యూరో )** జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, జిల్లా సహకార సంఘం అధికారి వెంకట్ రెడ్డి గార్లకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్ పోట్రు, జిల్లా సహకార సంఘం అధికారి టి. వెంకట్ రెడ్డి గార్లను కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లబ్దిదారుల సమస్యలపై కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా కలెక్టర్ కి, జిల్లా సహకార సంఘం అధికారికి వినతిపత్రం అందజేసి లబ్దిదారులసమస్యలనుపరిష్కరించాలని కోరారు.అనంతరం శ్రీశైలం గౌడ్ గారితో పాటు వచ్చిన బహదూర్ పల్లి డబల్బెడ్రూమ్లబ్ధిదారులతోమాట్లాడుతూ



పేద ప్రజలపై ఆగహిత్యాన్ని చాలాయిస్తే సహించబోనని.మీరు అధైర్యపడవద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనిలో గత సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి లబ్ధిదారుల నుండి ప్రతి నెల మేంటెనెన్సు పేరిట ఒక్కొక్క ప్లాటు నుండి 1000/- రూపాయలు అలాగే సభ్యత్వం కొరకు 1100/- రూపాయలు వసులు చేయడాన్ని ఖండించారు.. 16/05/2025 రోజున బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లను సందర్శించి అక్కడ జరుగుతున్న అవకతవకలను తెలుసుకోని సమస్యలపై అరతీశానన్నారు.. లబ్ధిదారుల ఆరోపణమేరకు బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో నెలకొన్న సమస్యలపై నూతన సొసైటీ ఏర్పాటు కొరకు మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కి, జిల్లా సహకార సంఘం అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. 780 లబ్ధిదారుల కుటుంబల నుండి మైంటెనెన్స్ 1000/-, సభ్యత్వానికి 1100/-, షేటర్స్ కిరాయి, అడ్వాన్స్, కరెంట్ బిల్ పేరిట జరిగిన అవకతవకలపై విచారణ జరుపాలని కలెక్టర్ గారితో కోరారు.ఈ కార్యక్రమంలో బహదూర్పల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు,మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ నియోజకవర్గం నవభూమి ప్రతినిధి:** :నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో కోకాపేటలో 238 ఇందిరమ్మ ఇండ్లు పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదగా లబ్ధిదారులకు సోమవారం రోజున అందజేశారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం ఇంటి నిర్మాణం కోసం ఎంతో సహాయం చేస్తుందని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు పేదలు చాలామంది గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నారు కనుక ప్రభుత్వం ఈ విషయం గమనించి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలను అందజేస్తుందని కనుక ప్రతి ఒక్కరు




ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి గుడిమల్కాపూర్ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తల్లారి మల్లేష్ నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ పార్టీ రాష్ట్ర అధికారి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అశోక్ యాదవ్ తో పాటు మాజీ కౌన్సిలర్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు



## గుర్తుతెలియని వాహనం ఢీ: యువకుడు అక్కడికక్కడే మృతి



**రాజేంద్రనగర్ నియోజకవర్గం నవభూమి ప్రతినిధి:**నర్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కోకాపేట్ ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డులో గుర్తుతెలియని యువకుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు వ్యక్తి ఎక్కడి నుండి వచ్చాడని కోణంలో సమాచారం ఆరా తీస్తున్నారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన నర్సింగ్ పోలీసులు

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి:**శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బావర్చి ఓటర్ ముందు 60 సంవత్సరాల వృద్ధుడు మృతదేహం లభ్యం అయింది కొన్ని రోజులుగా ఆరోగ్యం దెబ్బతినడంతో బ్రిడ్జి కింద సోమవారం రోజున మరణించాడు కేసు నమోదు చేసుకొని శంషాబాద్ ఆర్.జి.ఐ పోలీసులు ఈ గుర్తుతెలియని వ్యక్తి ఎక్కడ వ్యక్తి అని ఆరా తీసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసుకున్నారు



### మచ్చ బొల్లారం స్మశాన వాటికలోని

# డంపింగ్ యార్డ్ పనుల నిలిపివేతకు ఆదేశం

- మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా
- స్పందించిన అధికారులు తదుపరి ఆదేశాల వరకు పనులు నిలిపివేయాలి
- డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశం







**అల్వాల్ , నవ భూమి ప్రతినిధి, మే 26:** ప్రజా సమస్యలు పరిష్కరించడానికి తాము ఎప్పుడు ముందుంటామని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజు జితేంద్ర చెప్పారు . సోమవారం మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు, సాయి రెడ్డి నగర్ కాలనీ మరియు చుట్టుపక్కల ఉన్న అనేక కాలనీల నివాసితులు చేసిన అభ్యర్థన మేరకు, నేను, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి, డంపింగ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ కార్యకలాపాలను తనిఖీ చేయడానికి మరియు స్థలాన్ని పరిశీలించడానికి ఆ ప్రదేశాన్ని సందర్శించామని ఆయన చెప్పారు ప్రస్తుతం డంప్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ కోసం భారీ షెడ్ నిర్మాణం జరుగుతోంది. మైనంపల్లి హనుమంతరావు మార్గదర్శకత్వంలో, ఆ స్థలంలో అన్ని నిర్మాణ కార్యకలాపాలను నిలిపివేయాలని సంబంధిత అధికారులను వెంటనే అభ్యర్థించామని, మా అభ్యర్థనకు ప్రతిస్పందిస్తూ, అల్వాల్ డిప్యూటీ కమిషనర్ కూడా ఆ ప్రదేశానికి వచ్చి తదుపరి నోటీసు వచ్చే వరకు నిర్మాణ పనులను నిలిపివేయాలని అధికారిక ఆదేశాలు జారీ చేశారని వివరించారు.
ఈ డంపింగ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పనిచేస్తుంటే, డివిజన్ 133 పరిధిలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాల కోసం మాత్రమే ఖచ్చితంగా ఉపయోగించబడుతుందని మరియు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర డివిజన్ల నుండి వ్యర్థాలను డంప్ చేయడానికి దీనిని ఉపయోగించబోమని నేను వ్యక్తిగతంగా నివాసితులకు హామీ ఇచ్చానని జితేంద్రనాథ్ తెలిపారు. ఇంకా, శ్రీ మైనంపల్లి హనుమంతరావు త్వరలో ఈ స్థలాన్ని స్వయంగా సందర్శిస్తారని మరియు సంఘం లేవనెత్తిన అన్ని చట్టబద్ధమైన సమస్యలకు పూర్తి మద్దతు ఇస్తారని నివాసితులకు నా మాట ఇచ్చాను. కార్యక్రమం లో సాయి రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీ దిలీప్ మరియు లక్ష్మీ ఎన్క్లేవ్ అధ్యక్షుడు శ్రీ రాజేష్, లక్ష్మీ ఎన్క్లేవ్ ఫేజ్ 2, శ్రీ సాయి ఎన్క్లేవ్, మధుర నగర్, ఖారా?నా, గోపాల్ నగర్, గణేష్ ఎన్క్లేవ్ మరియు అనేక ఇతర కాలనీల అధ్యక్షులు మరియు నివాసితులతో పాటు హాజరయ్యారు. వీరితోపాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి – ఎ బ్లాక్ అధ్యక్షుడు, సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, లక్ష్మీకాంత్, బికె శ్రీనివాస్, శ్రీశైలం, ఉదయ్, భాస్కర్, వినోద్ యాదవ్, సంపత్, పిట్ల శ్రీనివాస్, ప్రవీణ్, సత్యనారాయణ మహిళా నాయకులు %ే% కేడర్ స్థానిక నివాసితులకు సంఘీభావం తెలిపారు. ప్రజలతో కలిసి నిలబడటానికి మరియు వారి సమస్యలను నిజాయితీ, ఆవశ్యకత మరియు జవాబుదారీతనంతో పరిష్కరించడానికి మేము కట్టుబడి ఉంటామని కార్పొరేటర్ రాజ్ జితేంద్ర చెప్పారు

### నమ్మకానికి, నాణ్యమైన సేవలకు

# చిరునామా హెచ్‌కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ హాస్పిటల్

- సంస్థపై ఇటీవల వచ్చిన ఆరోపణలను ఖండించిన హెచ్.కె పీఎంసీ ప్రతినిధులు




**హైదరాబాద్, 26 మే (నవభూమి):** చర్మ సంబంధిత సమస్యల పరిష్కారానికి హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ హాస్పిటల్ – హెచ్.కె పీఎంసీ సరైన ఎంపికగా నిలుస్తోంది. అత్యుత్తమ సేవలను అందిస్తూ నమ్మకానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. అనుభవజ్ఞులైన నిపుణులు.. అత్యాధునిక సదుపాయాలు హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ హాస్పిటల్ సొంతం..! తెలంగాణలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోనూ ప్రస్తుతం ఇది విస్తరించింది. ఈ వివరాలను హెచ్.కె ఫార్మా కాస్మోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు కార్తీక్ పూత, హర్షిత అజ్మీరా నాయక్ (హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ హాస్పిటల్) వెల్లడించారు. అలాగే ఇటీవల కాలంలో ఈ సంస్థపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలను వారు ఖండించారు. ఈ మేరకు హైదరాబాద్ లో మీడియా సమావేశం నిర్వహించారు. హై కోర్టు అడ్వకేట్ ఎన్. నాగూర్ బాబు ఇందులో పాల్గొన్నారు. కాగా, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ టెక్నాలజీతో పాటు నిష్ణాతులైన డెర్మటాలజిస్టులు, అసిస్టెంట్ డాక్టర్లు, నైపుణ్యం కలిగిన నర్సులు, సాంకేతిక నిపుణులు హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ లో అందుబాటులో ఉన్నారు. ప్రతినిత్యం ఎంతో మందికి వారంతా అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. పేషెంట్ల భద్రతతో పాటు క్వాలిటీకి హెచ్.కె పీఎంసీకి అధిక ప్రాధాన్యమిస్తోంది. అలాగే కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకత, నిబద్ధతను చూపిస్తోంది. ఇంత నిజాయితీగా వ్యవహరిస్తున్న హెచ్.కె పీఎంసీపై ఇటీవలి కాలంలో కొంత మంది అక్కసు వెళ్లగక్కుతున్నారు. సంస్థ ఎదుగుదలను జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. అయితే ఇలాంటి వాటిని ఏ మాత్రం ఉపేక్షించని హెచ్.కె పీఎంసీ... అసలు నిజాలు ఏంటో మీడియా సమావేశంలో కుండబద్దలు కొట్టింది. తమ విశ్వసనీయతకు భంగం కలిగిస్తున్న వారి తీరును సంస్థ డైరెక్టర్లు కార్తీక్ పూత, హర్షిత అజ్మీరా నాయక్ ఎండగట్టారు. అంతేకాదు హెచ్.కె పీఎంసీలో పని చేసే డెర్మటాలజిస్టులు, అసిస్టెంట్ డాక్టర్లు, నైపుణ్యం కలిగిన నర్సులు, సాంకేతిక నిపుణులు పరిచయం చేసి.. వారి సర్టిఫికేషన్లను కూడా చూపించారు. దీంతో పాటు పర్మినెంట్ మేకప్ టెక్నాలజీ %ే% ట్రీట్ మెంట్ లో వచ్చిన తాజా మార్పుల గురించి తెలియజేశారు. అలాగే, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ప్రజలెవరూ నమ్మవద్దని వారు కోరారు. అవన్నీ పుకార్లేనని స్పష్టం చేశారు. ట్రీట్ మెంట్ తీసుకోవాలనుకేవాళ్లు తమ క్లినిక్ ను సందర్శించి.. పూర్తి వివరాలను ముందుగానే తెలుసుకోవచ్చని చెప్పారు. ఆ తర్వాతే చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు. ఇది హెచ్.కె పీఎంసీ అనుసరిస్తున్న పారదర్శక విధానాన్ని, పేషెంట్లకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది.

# హనుమాన్ ఆలయ అభివృద్ధి కృషి

## మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

## ఆంజనేయ స్వామి విగ్రహానికి రూ. లక్ష విరాళం



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 26:** ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల మధురానగర్‌లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న హనుమాన్ విగ్రహానికి సాయిబాబ ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు. సోమవారం ఖాజాగూడలోని తన కార్యాలయంలో కలిసిన ఆలయ అర్చకులు కృష్ణ మూర్తి, నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషోర్, అవినాష్, వినయ్, సంగమేష్, సంతోష్, లడ్డూ, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలి



**కుత్బుల్లాపూర్ - మే 26:(నవభూమి ప్రతినిధి)**బాచుపల్లి లో వడ్డెర సంఘానికి ప్రభుత్వం కేటాయించాలని వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ల స్వామి ఆర్థర్యంలో వడ్డెర సంఘం నాయకులు లా ఆఫీసర్ చంద్రావతి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. దానిపై కలెక్టర్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని సానుకూలంగా వ్యక్తం చేశారు.

# కుషాయిగూడ మార్కెట్ నూతన అధ్యక్షుడిగా ఆకిటి శ్రీనివాస్ రెడ్డి

**కాప్రా,మే 26,(నవభూమి న్యూస్):** కాప్రా సర్కిల్, కుషాయిగూడ లోని రిటైల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం నూతన అధ్యక్షుడిగా ఆకిటి శ్రీనివాస్ రెడ్డి 20 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. సోమవారం మార్కెట్ ప్రాంగణంలో పోలీసుల పర్యవేక్షణలో, ఎన్నికల ఇంచార్జ్ ఎంఎస్ చారి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. మొత్తం 178 ఓట్లకు గాను 174 ఓట్లు పోలయ్యాయి. ఆకిటి శ్రీనివాస్ రెడ్డికి 93 ఓట్లు పోలవ్వగా తన సమీప ప్రత్యర్థి పారేపల్లి చంద్రయ్య 73 ఓట్లు సాధించారు.



## బాసర క్షేత్రంలో ఘనంగా జరిగిన

# సాంస్కృతిక కార్యక్రమాలు, పలువురికి అవార్డుల ప్రదానం



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన,కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హెూమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది. .సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గణించిన మెదక్ వాస్తవ్యులు నటరాజ కళా తోరణం వ్యవస్థాపక అధ్యక్షులు నాట్యాచార్యులు శ్రీమతి సి హెచ్ శివాని కి ఉత్తమ సాంస్కృ తిక నాట్య సేవా పురస్కారము శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీనిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు అందజేసినారు. నాట్య గురువుల యొక్క శిష్యులు చక్కని నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేశారు.పదాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ భావాలకు అద్దం పట్టేలా అభినయిస్తూ ప్రదర్శించిన నృత్యాంశములు అందరిని ఆకట్టుకున్నాయి

.ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవ పురస్కార గ్రహీత సి హెచ్ శివాని సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో ఈ పురస్కారం అందుకోవడము ఆనందము గా మరియు గర్వము గా ఉన్నదని మరియు బాసర సరస్వతి దేవాలయం సన్నిధి లో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవము సందర్భముగా ప్రత్యేక పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య,నృత్య, ధార్మిక , ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో





శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్ర మ మాసోత్సవం ప్రతి నెలలో మూడవ ఆదివారము అనగా జూన్ 15 న భరత నాట్య, కూచిపుడి నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు 9948332032 ఈ నెల 29 లోపు సంప్రదించి మీ సంస్థ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వరంగల్ వాస్తవ్యులు తోట శంకర్రావు,రవిప్రకాష్, కొత్త పల్లె నవీన్ కుమార్, సంపత్ కుమార్, తోట నాగరాజు, కాసం ముకేష్ సాయి, రవి కుమార్, టి. లక్ష్మి సునీత తదితరులు అన్నదాన కార్యక్రమానికి సహకరించారు

# పుష్కరాలను ఛాలెంజ్‌గా తీసుకుని నిర్వహించాం

## విజయవంతంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు

■ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి మే 26:** సోమవారం సాయంత్రం సరస్వతి ఘాట్ వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 12 రోజుల నుండి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాత్రదారులయ్యారని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. భగవంతుడు పుష్కరాలను నిర్వహించే అవకాశం కల్పించాడని 40 కోట్ల రూపాయలతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పుష్కరాలకు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.15 నుండి 26 వరకు జరిగిన పుష్కరాలకు ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు అందించారని అభినందించారు. ఎన్నికల నిబంధనలు వల్ల పనులు చేపట్టేందుకు కొద్దిగా ఇబ్బంది కలిగినా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్కువ సమయంలో ముఖ్యమంత్రి ఆలోచన మేరకు చేసిన పుష్కరాలు దిగ్విజయం అయ్యాయని తెలిపారు. వర్షం వల్ల అంతరాయం ఏర్పడినా భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతి సంగమంలో మొట్ట మొదటిసారిగా పుష్కరాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సరస్వతి మాతా 17 అడుగులు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దాదాపు 30 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు చేశారని, ఈ ప్రాంతానికి అన్ని లక్షల మంది ఎన్నడూ రాలేదని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మంచినీరు, అన్నదానం చేసారని అభినందించారు. రాబోవు గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా జరుపుతామని అన్నారు. తెలంగాణ లో ఎపుడు ఇలాంటి కార్యక్రమాలు జరగలేదని తెలిపారు. కాశీ పండితులు. ప్రతి రోజు సరస్వతి నవరత్న మాలా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. మీడియా ద్వారా లక్షలాది. మంది భక్తులు వచ్చేలా ప్రచారం చేశారని, టివి ఛానళ్లు ద్వారా వీక్షించే అవకాశం కల్పించారని అభినందించారు. శాఖల సమన్వయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బ్రహ్మణోత్తములు ప్రతి రోజు వేద మంత్రాలు వల్లించారని అభినందించారు. పుణ్య స్నానాలు సంవత్సరం పాటు చేసేందుకు అవకాశం ఉందని, రాలేని భక్తులు సంవత్సర కాలంలో ఎపుడైనా పుష్కర స్నానాలు చేయొచ్చని తెలిపారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులి మాట్లాడుతూ శ సరస్వతి పుష్కరాల నిర్వహణ కోసం అహర్నిశలు కృషిచేసిన అధికారులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చాలా తక్కువ సమయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ప్రత్యేక చొరవతో ముందస్తు ప్రణాళికల ద్వారా అధికారులకు సూచనలు జారీ చేస్తూ సలహాలు తీసుకుంటూ అందుకు అనుగుణంగా సరస్వతి పుష్కరాలు విజయవంతానికి కృషి చేశారని అభినందించారు.రానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వత సదుపాయాలు కల్పిస్తామని, పుష్కరాల ముగింపు సందర్భంగా చిరుజల్లులు కురవడంతో ఆ దేవతల అనుగ్రహం అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. లిదేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్‌లి మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం చిన్న గ్రామం అని ఈ గ్రామంలో ఇంత గొప్ప మహా సరస్వతీ పుష్కరాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. 5 నెలల ముందు నుండి ప్రణాళికలు సిద్ధం చేశామని అందుకు అనుగుణంగా ప్రభుత్వం 40 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని, వాటి ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన చేశామని అన్నారు. పుష్కరాల నిర్వహణకు సహకరించిన స్థానిక ప్రజలకు, అధికారులకు క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సరస్వతి పుష్కరాలు మొదటి 12 రోజులు ఆది ఆరంభమని, సంవత్సర కాలం పొడవున ఈ సరస్వతీ పుష్కరాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ నాగఫణి శర్మ, ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మదన్ మోహన్, మక్కన్ సింగ్, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు. అనంతరం సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం వీక్షించారు.

## ప్రజావాణిలో నీటి సరఫరాలపై వినతి పత్రం

### నాగారంలో నీటి సరఫరాను రోజు విడిచి రోజు వచ్చేలా చర్యలు

### వేణు గోపాల్, జెఎసి సభ్యులు




**నాగారం, మే 26,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపల్ పరిధి లో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని నాగారం జె ఎ సి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ని నాగారం జె ఎ సి తరుపున మాజేటి వేణు గోపాల్, రవీందర్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ -4 లో ఉన్న సభ్యులతో కలవడం జరిగింది. రవీంద్ర నగర్ కాలనీ రోడ్ నెంబర్ - 4 లోని ప్రజలకు వాటర్ ప్రాబ్లమ్స్ గురించి చర్చించడం జరిగింది. దానికి ఆయన సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే దానికి సంబంధించిన తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. దీనితో పాటుగా నాగారం మునిసిపల్ ప్రజల తరఫున వేణుగోపాల్ రోజు విడిచి రోజు ఇచ్చే వాటర్ విషయంలో జనరల్ మేనేజ్ శ్రీనివాస్ రెడ్డి ని అడగడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి నాలుగు రోజులకు ఇచ్చే వాటర్ ని ఇప్పుడు మూడు రోజుల కి వచ్చేటట్టుగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కొన్ని ఏరియాలకి ప్రయోగాత్మకంగా మూడో రోజు ఇవ్వడం జరుగుతోందని చెప్పారు. త్వరలోనే అన్ని కాలనీలకి మూడో రోజు నీళ్లు ఇవ్వడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారు.

## తల్లీకొడుకు అదృశ్యం





**మేడ్చల్ - మే 26:(నవభూమి ప్రతినిధి)**మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లంపేటకు చెందిన తల్లి కొడుకులిద్దరూ మిస్సయ్యారు. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 18న ఎల్లంపేట కి చెందిన మన్నే స్వప్న (26) తన పెద్ద కొడుకు(6)తో కలిసి పనికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిందని ఎస్సై అశోక్ తెలిపారు. అయితే సాయంత్రం వరకు కూడా ఇంటికి రాలేదని పేర్కొన్నారు. అన్ని చోట్ల వెతికిన ఆచూకీ దొరకపోవడంతో ఆమె భర్త ఈనెల 20న మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తెలిపారు. మన్నే స్వప్న, ఆమె కుమారుడి ఆచూకీ తెలిసినవారు మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని లేదా 9490617160 కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ అశోక్ కోరారు.

## ప్రజా శాంతికి భంగం కలగకుండా బక్రీద్ పండుగను జరుపుకోవాలి

### కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి

**కూకట్‌పల్లి, మే 26, (నవభూమి ప్రతినిధి)** : ప్రజా శాంతికి భంగం కలగకుండా, అనందంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి అన్నారు. అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి ఎస్ హెచ్ ఓ తో కలసి సామరస్య సమావేశం నిర్వహించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని భద్రతా చర్యలపై చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఏసీపీ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యం, సహనమే శాంతియుత సమాజానికి ఆధారం అని ఆయన తెలిపారు. అల్లాపూర్ వాసులు పోలీసు శాఖ నిర్వహించిన సామరస్య సమావేశాన్ని అభినందిస్తూ, సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక మత పెద్దలు, కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు

# కలలో కూడా అనుకోలేదు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని

- సిఎంని తీసుకొని మీరు రావాలి మా గృహ ప్రవేశానికి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ముఖాముఖి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 26:** లబ్దిదారులే నిర్మాణకర్తలు ఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులు హైదరాబాద్ :- "ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కలలో కూడా అనుకోలేదు. 10 -15 సంవత్సరాల నుంచి గుడిసెలు, రేకుల షెడ్డుల్లోనే ఉంటున్నాం. పిల్లలు పెద్ద అవుతున్నారు. సరిపోవడం లేదు. ఉన్నదాంట్లోనే సర్దుకుంటున్నాం. ఎన్నో ఏండ్ల నుంచి కిరాయి ఇంట్లో ఉంటున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చింది. స్లాబ్ వేసుకున్నాం. నాలుగు లక్షల రూపాయిలు ఇచ్చారు. కొద్దిరోజుల్లో ఇంటి పనులు పూర్తిచేసుకుంటాం. మా గృహ ప్రవేశానికి సిఎం రేవంత్ రెడ్డి ను తీసుకొని మీరు రావాలి సార్.. మీరు వస్తే జొన్న రొట్టెలు పెడతాం యాటను కూడా కోస్తాం.. రేవంత్ రెడ్డి మీరందరరూ తినే సన్నబియ్యం మాకు కూడా ఇస్తుండు. ఆ బియ్యంతో భోజనం పెడతాం." "ఇది రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల మనోగతం".. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయం నుంచి ఇందిరమ్మ లబ్దిదారులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గంటన్నర పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారులతో మాట్లాడిన సందర్భంలో లబ్దిదారుల వ్యక్తం చేసిన మనోగతం..

**ఖమ్మం జిల్లా- ఉమ**

ఇందిరమ్మ ఇల్లు వచ్చింది .. చాలా సంతోషంగా ఉంది. బేస్‌మెంట్ , గోడలకు ఇప్పటి వరకు రూ.2 లక్షలు ఇచ్చారు. స్లాబ్ కూడా వేశాము. సొంత ఇల్లు ఉండాలన్న మా కోరికను రేవంత్ రెడ్డి సార్ తీర్చారు.లక్ష్మి- కొడంగల్ బొమ్మరాస్ పేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామం ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డాం. రేవంత్ రెడ్డి ఇల్లిచ్చిండు. మీరు డబ్బులిస్తున్నారు. ఇవాళ కూడా స్లాబ్‌కు రూ. 2 లక్షలు వచ్చినయ్. రేవంత్‌రెడ్డి సార్ ను తీసుకొని మీరు గృహ ప్రవేశానికి రావాలి యాటను కోస్తా **సిఎం సార్ ఇస్తున్న సన్నబియ్యంతో భోజనం పెడ్తా. తప్పకుండా రావాలి సార్**

**సుభావతి - నిర్మల్ జిల్లా**

కలలో కూడా ఇల్లు వస్తుందనుకోలేదు. ఇద్దరు పిల్లలు .ఆడపిల్లను లా చదివిస్తున్నా. మగ పిల్లాడ్ని బిటెక్ చదివిస్తున్నా. గుడిసెలో ఉంటున్నాం. ఆ రేవంత్ రెడ్డి సార్ దేవుడిలా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిండు. ఆ ఇంటికి మీరు వచ్చి రిబ్బన్ కట్ చేయాలి.

**లబ్దిదారులే నిర్మాణకర్తలు**

ఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులు పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు చురుకుగా సాగుతున్నాయని త్వరలో గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటారని పేదింటి ఆడపడుచుల ఆహ్వానాన్ని స్వీకరించి వీలైన చోట్ల గృహ ప్రవేశానికి వెళ్తానని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈనెల 19వ తేదీ నుంచి ఈ వారానికి సంబంధించి లబ్దిదారులకు 14.44 కోట్ల రూపాయిలను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇండ్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు ఇందులో 7,824 ఇండ్లు బేస్‌మెంట్,895 ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో 64 ఇండ్లు శ్లాబ్ ల వరకు పూర్తయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆరిక విధ్వంసం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా సరే ప్రతి సోమవారం లబ్దిదారులకు నిధులను విడుదల చేసితీరుతామన్నారు.ఒక్క రోజుకూడా ఇందిరమ్మ లబ్దిదారుడు నిధుల కోసం ఎదురు చూడకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తాం రాష్ట్రంలో ఇంతవరకు బేస్మెంట్ పూర్తి అయిన 5,682 ఇండ్లకు లక్ష చొప్పున రూ. 56.82 కోట్లు, గోడలు పూర్తి అయిన 497 ఇండ్లకు రూ. 2లక్షల చొప్పున రూ. 9.94 కోట్లు, స్లాబు పూర్తయిన 33 ఇండ్లకు 4లక్షల చొప్పున రూ. 1.32 కోట్లు విడుదల చేశామన్నారు. మొత్తంగా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ. 68.08 కోట్లు అందజేశామని తెలిపారు గత సోమవారం మే 19 తేదీనాటికి బేస్మెంట్ పూర్తయిన 5140 ఇండ్లకు రూ. 51.40 కోట్లు అందజేశామని, ఈరోజున 1072 ఇండ్లకు రూ. 10.72 కోట్లు విడుదల చేశామన్నారు. దీంతో ఇంతవరకు బేస్మెంట్ పూర్తయిన 6212 ఇండ్లకు రూ.62.12 కోట్ల రూపాయిలను లబ్దిదారులకు అందజేశామన్నారు. గోడలు పూర్తయిన ఇండ్లకు సంబంధించి గత సోమవారం వరకు 224 ఇండ్లకు రూ.2.24 కోట్లు విడుదల చేయగా ఈరోజు 306 ఇండ్లకు రూ. 3.06 కోట్లు విడుదల చేశామన్నారు. స్లాబులు పూర్తయిన 33 ఇండ్లకు ఈ రోజునచ రూ. 0.66 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో ప్రభుత్వం యొక్క పర్యవేక్షణ ఉంటుందేతప్ప నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం చేపట్టడం లేదు. లబ్దిదారులు తమ స్థలానికి అనుగుణంగా తమకు ఇష్టమైన రీతిలో 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మించుకునే సౌలభ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 250 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ జరుగుతోందని, లబ్దిదారులకు ఇంజనీర్లు నిర్మాణ పనుల్లో తగు సహకారాన్ని అందించాలని, వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా లబ్దిదారులను ప్రోత్సహించాలని మంత్రి పొంగులేటి సూచించారు.

# శెట్టి బలిజ కులాన్ని బీసీ జాబితాలో చేర్చే వరకు ఉద్యమం





**కుత్బుల్లాపూర్ - మే 26:(నవభూమి ప్రతినిధి)**శెట్టిబలిజ కులాన్ని బీసీ జాబితాలో చేర్చే వరకు మా పోరాటం ఆగదు గుత్తుల మీరా కుమార్.

సోమవారం కూకట్పల్లి, హైదరాబాద్ ఒక ప్రైవేట్ హోటల్ లో తెలంగాణ శెట్టిబలిజ సంక్షేమ సంఘం 788/2022 రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల మీరాకుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ నుండి తొలగించిన కులాలపై సమీక్ష సమావేశం జరిగింది. తీసేసిన కులాలపై బీసీ కమిషన్ 26 o1 కులాల కోసం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. ఈ నోటిఫికేషన్ కు సంబంధించి బీసీ కమిషన్ కి మన శెట్టిబలిజ కమ్యూనిటీ గురించి,సబ్మిట్ చేయవలసినటువంటి అఫిడవిట్ మరియు, పత్రాలు ఏ విధంగా ఏ ఫార్మేట్లో సబ్మిట్ చేయాలి ప్రభుత్వానికి ఎలాంటి సర్టిఫికెట్స్ మన తీసేసిన 26o1 (శెట్టిబలిజ )కులాల గురించి ఆధారాలు ఏదైతే ఇవ్వాలో వాటి మీద సలహాలు సూచనలు తీసుకోవడానికి ప్రభుత్వంలో, అధికాలుగా పనిచేసిన కొంతమంది న్యాయ నిపుణులతో సంప్రదించడానికి ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది.ఈ సమావేశంలో అధ్యక్షులు శ్రీ గుతుల మీరాకుమార్ గారు మాట్లాడుతూ తెలంగాణలో బీసీ నుండి ఈ 26o1(శెట్టిబలిజ) కులాలను అన్యాయంగా తొలగించడం జరిగిందని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం సరియైన విధానం పాటించకుండా సరైన సమాచారం లేకుండా ఈ కులాలను తొలగించడం చాలా బాధాకరం. ఉమ్మడి రాష్ట్రంలో బీసీలుగా గుర్తింపు పొందిన ఈ కులాలను తిరిగి మరల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ జాబితాలో చేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఈ కులాలను చేరుస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. కావున మేనిఫెస్టోలో పెట్టిన ఈ అంశాన్ని వెంటనే ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఈ సమావేశం ద్వారా విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %యిూ% అధ్యక్షులు గుత్తుల మిరాకుమార్ గారు, ప్రధాన కార్యదర్శి %ఖ.ఎ% రావు గారు, ఉపాధ్యక్షులు సత్యనారాయణ , మామిడి చెట్టి నాగేంద్ర ట్రెజరర్ పిల్లి నాలుగోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతపల్లి వెంకటేశ్వరరావు, విత్తనాల భాస్కరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుబ్బల లక్ష్మీనారాయణ, కల్చరల్ సెక్రెటరీ, దొమ్మేటి సతీష్ , శీలం శ్రీనివాస్ అడ్వైజర్స్, వాసంశెట్టి రాజాబాబు, వాసంశెట్టి మూర్తి సంఘ పెద్దలు వాసంశెట్టి రాధాకృష్ణగారు, పితాని శేఖర్ గారు,సంఘ నాయకులు తెలంగాణ రాష్ట్రం నుండి వివిధ జిల్లాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సిఎం రిలీఫ్‌ఫండ్ పేద ప్రజలకు వరం





**మేడ్చల్- మే 26:(నవభూమి ప్రతినిధి)**మున్సిపాలిటీ, 2వ వార్డు (అత్వెల్లీ) కి చెందిన గోగికర్ లక్ష్మణ్ కు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ 85,500/- చెక్కులను తెలంగాణ మాజీ మంత్రివర్యులు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రోత్సాహంతో మేడ్చల్ బి.ఆర్.ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, బి.ఆర్.ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మండల రవి కుమార్, 2వ వార్డ్ అధ్యక్షుడు మండల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమునిసిపాలిటీ పార్టీ బి.ఆర్.యస్ నాయకుడు చంద్ర శేఖర్, దేవరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగేష్ ప్రభు మాతృమూర్తి పార్థివ దేహానికి బీజేపీ నేత వడ్డేపల్లి నివాళి



**కూకట్ పల్లి, మే 26, (నవభూమి ప్రతినిధి) :** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త యోగేష్ ప్రభు జి మాతృమూర్తి స్వర్గీయ రుక్మాబాయి ఆదివారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి నివాసానికి చేరుకొని రుక్మాబాయి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యోగేష్ ప్రభు జిని రాజేశ్వరరావు పరామర్శించి, వారి కుటుంబానికి మానసిక ధైర్యం చేకూరాలని సంతాపం తెలియజేస్తూ, ఆయన కుటుంబానికి ఈ దుఃఖ సమయంలో భగవంతుడు ఆధ్యాత్మిక బలాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన దుండిగల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్- మే 26:(నవభూమి ప్రతినిధి):**నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ ఏపీఆర్ కాలనీ సభ్యులు వారు ఏర్పాటు చేసుకున్న స్పోర్ట్స్ ఫుడ్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శామిర్పెట్ హనుమంత్ గేమ్ భూమి రావు, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, నాయకులు, మరియు కాలనీ వాసులు తదితరులు, పాల్గొన్నారు. అనంతరం డి.పోచంపల్లిలోని యూత్ సభ్యులు వారు నిర్వహించన శ్రీ పోచమ్మ తల్లి బోనాలు మరియు తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉపాధి, ఆదాయం వచ్చే పరిశ్రమలు రాష్ట్రం దాటకుండా చూడండి

- ప్రతి శనివారం ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ సమావేశం నిర్వహిస్తాం
- హుండయ్ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్‌కు సబ్ కమిటీ ఆమోదం
- ఇండస్ట్రియల్, ఇన్వెస్ట్మెంట్స్ ప్రమోషన్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు









**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 26:** రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి, రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూర్చే పరిశ్రమలు రాష్ట్రం దాటకుండా అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ప్రజా భవన్లో డిప్యూటీ సీఎం అధ్యక్షతన ఇండస్ట్రియల్ ప్రమోషన్ సబ్ కమిటీ సమావేశం జరగా కమిటీ సభ్యులైన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇండస్ట్రియల్ ప్రమోషన్, ఇప్పటికే చేసుకున్న ఎంవోయుల అమలులో ప్రగతి, కొత్త యూనిట్ల స్థాపనకు సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఒక పరిశ్రమ స్థాపిస్తే అందుకు అనుబంధంగా పెద్ద సంఖ్యలో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉన్న ప్రతిపాదనలపై దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన ఆచరణలోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇకనుంచి ప్రతి శనివారం ఇండస్ట్రియల్, ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ సమావేశాన్ని నిర్వహిద్దామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. ఒక పరిశ్రమ ఏర్పాటుతో అనేక అనుబంధ పరిశ్రమలు రావడం తద్వారా రాష్ట్ర యువతకు వేళల్లో ఉద్యోగాలు, రాష్ట్ర ఖజానాకు పెద్ద సంఖ్యలో ఆదాయం సమకూరే వ్యూహాత్మక ప్రాధాన్యతను అధికారులు దృష్టిలో పెట్టుకొని ఆ రకమైన ప్రతిపాదనలపై కసరత్తు చేయాలని అధికారులకు సబ్ కమిటీ సూచించింది. జహీరాబాద్ నిమ్జ్ ప్రాంతంలో హుండాయ్ గ్లోబల్ ఇన్నోవేషన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ స్థాపనకు సబ్ కమిటీ ఆమోదం తెలిపింది. 675 ఎకరాల్లో 8528 కోట్ల పెట్టుబడితో ఈ కంపెనీ రాష్ట్రానికి రావడం గొప్ప విజయం గా సబ్ కమిటీ అభిప్రాయపడింది. ఈ రీసర్చ్ సెంటర్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుతో కొత్తగా 4276 మంది రాష్ట్ర యువతకు ఉపాధి లభిస్తుందని కంపెనీ ప్రతినిధులు సమావేశంలో వివరించారు. రీసెర్చ్ సెంటర్ లో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్, పైలట్ లైన్, ప్రోటో టైపింగ్ ప్రధాన వ్యవస్థలు ఉంటాయని కంపెనీ ప్రతినిధులు సబ్ కమిటీకి వివరించారు. ప్రస్తుతం ప్రారంభించబోతున్న పరిశ్రమలు రాబోయే కొద్ది సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో ఉపాధి, ఆదాయాన్ని రాష్ట్రానికి సమకూరుస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సమావేశంలో ఇండస్ట్రీస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్, సీఈఓ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ మల్సూర్, కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

- నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్
- జోనల్ కమిషనర్ హేమంత్ భోరడేకు వినతిపత్రం





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 26:** శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కోరారు. శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ భోరడే హేమంత్ సహదేవరావును జగదీశ్వర్ గౌడ్ సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతుందని తెలిపారు. నిధుల మంజూరుకై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లను చేయాలని కోరారు. మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గం పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని జోనల్ కమీషనర్ హేమంత్ భోర?డేను జగదీశ్వర్ గౌడ్ కోరారు.

# నూతన ఏసీపీ రవికిరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**కూకట్‌పల్లి, మే 26, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) గా నూతనంగా నియమితులై ఇటీవల బాధ్యతలు చేపట్టిన రవికిరణ్ రెడ్డిని సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఏసీపీని పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు మేము సంపూర్ణ మద్దతు తెలియజేస్తామన్నారు. తన నియామకం ద్వారా ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్ బీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ రెడ్డి, ఫణీంద్ర, సీనియర్ నాయకులు మేకల మైకేల్, రేష్మ, దేవసహాయం, రవి, శేషగిరి నాయుడు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, ప్రసాద్, కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి బీఆర్ఎస్ నేత జెర్కోని రాజు ఆర్థిక సాయం

**మంఖాల రాజు కుటుంబానికి రూ. 50 వేలు సాయం అందజేత**



**ఇబ్రహీంపట్నం, మే 26 (నవభూమి ప్రతినిధి):** తన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. తన స్నేహితుడైన మంకాల రాజేందర్ ఇటీవల మృతిచెందాడు. మృతుని కుటుంబాన్ని సోమవారం జెర్కోని రాజు పరామర్శించి రాజేందర్ పిల్లల చదువుల నిమిత్తం రూ. 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు మాట్లాడుతూ తన స్నేహితుడైన రాజు మృతి చెందడం ఎంతో బాధాకరమని, ఆయన మృతి తనను ఎంతో కలిచివేసిందని చెప్పారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. రాజు పిల్లల పైచదువులకు తనవంతు సహకారం అందిస్తామని అన్నారు. అధైర్య పడకుండా ఉత్తమంగా చదువుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అగంత్ కుమార్, గణేష్, సూకల అశోక్, ప్రవీణ్, శ్రీకాంత్, భాను, జలంధర్ నాయక్, సాయి, కిశోర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్





**కుత్బుల్లాపూర్ - మే 26:(నవభూమి ప్రతినిధి)**బృహస్పతి మిథున రాశిలో ప్రవేశించగా అంగరంగ వైభవంగా సరస్వతిపుష్కరాలు ప్రారంభమయ్యాయి.కాళేశ్వరం పుణ్యక్షేత్రంలోని త్రివేణిసంగమంలో సరస్వతి పుష్కరాలు సోమవారం 12వ రోజుకు చేరుకున్నాయి. టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ ,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి సరస్వతిఘాట్ లో పుష్కర స్నానమాచరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని,దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ని కలవడం జరిగింది..తమ హయాంలో తొలిసారి వచ్చిన పుష్కరాలకుసిఎం రేవంత్ రెడ్డి ,రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ ,దుద్దిల్ల శ్రీధర్ బాబు ,అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేసినారు అని అన్నారు.ఎక్కడా భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు కల్పించినారు.ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉన్నాయంటూ తెలంగాణ కాంగ్రెస్ సర్కారును భక్తులు కొనియాడారు.తోటకూర వజ్రేష్ యాదవ్ తో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి , మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ,గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట్ శ్రీనివాస్ ,శామీర్ పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాప్మీ శంకర్ గౌడ్ ,దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పా రామ రావు ,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్,పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,తదితర నాయకులు ఉన్నారు.

# ఆర్థిక సమస్యలతో వ్యాపారి ఆత్మహత్య



**కూకట్‌పల్లి, మే 26, (నవభూమి ప్రతినిధి) :** ఆర్థిక సమస్యలతో ఒత్తిడికి లోనై ఓ వ్యాపారి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన కేపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.ఎస్ఐ సజిద్ పాష తెలిపిన వివరాలు ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం పాలీ జిల్లా, బేవార్ ప్రాంతానికి చెందిన రతన్‌లాల్ మెఘ్వాల్ (34) భార్య రవీనా (25)తో కలిసి ఐదేళ్ల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాద్ వచ్చి, హైదర్ నగర్ లో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. ఇతనికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. ఐటీసీ సిగరెట్ల సరఫరా వ్యాపారం నిర్వహిస్తున్న రతన్‌లాల్ వ్యాపారానికై భారీగా అప్పులు చేశాడు. వాటిని తీర్చలేకపోయిన రతన్‌లాల్ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి మానసికంగా కుంగిపోయాడు. ఇటీవల, రతన్‌లాల్ భార్య రవీనా తన ఇద్దరు పిల్లలతో కలిసి రాజస్థాన్ వెళ్లగా, ఆదివారం రాత్రి రతన్‌లాల్ ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ప్లాస్టిక్ వైర్‌తో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాత్రి 8.30 గంటల సమయంలో ఇంటి యజమాని మొహమ్మద్ షకీల్ విండో ద్వారా చూసి ఆత్మహత్య విషయం గమనించి స్థానికంగా ఉన్న రాజస్థాన్ వాసులకు, అనంతరం రతన్‌లాల్ బంధువైన సూరజ్ జోగావత్‌కు సమాచారం అందించాడు. స్వయంగా వచ్చి చూసిన సూరజ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో, రతన్‌లాల్ ఆర్థిక సమస్యల కారణంగానే ఉక్కిరిబిక్కిరై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఆయన మరణంపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కే బి హెచ్ పి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. కేసు దర్యాప్తు అధికారిగా ఎస్ఐ సజిద్ పాష వ్యవహరిస్తున్నారు.

# కూకట్‌పల్లిలో ఘనంగా భాజపా తిరంగా యాత్ర

- ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర భాజపా కార్యవర్గ
- సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు
- ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని జెండా ర్యాలీ





**కూకట్‌పల్లి, మే 26, (నవభూమి ప్రతినిధి) :** దేశ రక్షణలో సాహసోపేతంగా విజయవంతమైన ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహిస్తున్నది. ఈ తరహాలో, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట డివిజన్‌లో ఈరోజు ఘనంగా తిరంగా యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర భాజపా కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు నేతృత్వం వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కన్వీనర్ ఎన్. మల్లారెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్వనపల్లి సూర్యరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, జిల్లా కార్యదర్శి తూము శైలేష్ కుమార్, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయ భవాని, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్ పాల్గొన్నారు. వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలతో యువత, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని యాత్రలో దేశభక్తిని ప్రదర్శించారు. స్థానిక ప్రజలు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, ఇతర పార్టీలకు చెందిన నాయకులు కూడా ఈ యాత్రకు మద్దతుగా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను స్మరించుకుంటూ, ప్రతి పౌరుడు దేశభక్తిని చాటుకోవాలని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడమే యాత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు.


## దుండిగల్‌లో 19 ఎకరాల సర్‌ప్లస్ సీలింగ్

# ల్యాండ్ స్వాహా

- రూ. 200కోట్ల విలువైన సీలింగ్ భూమి స్వాహా
- మాజీ మంత్రి ,ఎమ్మెల్సీ పాత్రపై చర్యలు తీసుకోవాలి
- స్థానిక ఎమ్మెల్సీ సహకారంతో నిబంధనలకు విరుద్ధంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మార్వో భూపాల్, పద్మ పియా,ఆర్డీఓ మల్లయ్య ఉత్తర్వులు
- నలుగురు ఎన్ఆర్ఐలపై దుండిగల్ పోలీసుస్టేషన్ కేసు నమోదు
- సీలింగ్ భూమి కబ్జాలపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- ప్రైవేట్ వ్యక్తులకు చెందే విధంగా అప్పటి ఆర్డిఓ మల్లయ్య ప్రోసిడింగ్
- ప్రజావాణిలో ఆర్డీఓ హరిప్రియకు ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్ టీమ్



**మేడ్చల్ - మే 26:(నవబ్యూరో ):**దుండిగల్ గ్రామంసర్వేనెంబర్ 322,323,324,325, 326, 327,359,360,361,363,423,424,425,426 నందు ప్రభుత్వానికి చెందిన సర్ప్లస్ సీలింగ్ ల్యాండ్ నుంచి దాదాపు 19 ఎకరాలు ప్రవేటు వ్యక్తులకు టిఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు ప్రజాప్రతినిధులు సహకారంతో ఎమ్మార్వో భూపాల్ పద్మప్రియ ఆర్డిఓ మల్లయ్య అప్పటి కలెక్టర్అమొయేకుమార్, సిసిఎల్ఏ అధికారులు స్థానిక ఎమ్మెల్సీ సహకారంతో నలుగురు ఎన్నారైలకు ప్రభుత్వ భూమిసీలింగ్ కేటాయించే విధంగా



నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు ఇవ్వడం కాకుండా, ఈ మొత్తం తతంగం నడిపించినందుకు ప్రణీత్ కన్స్ట్రక్షన్ ప్రవేట్ భూమి ఎన్ఆర్ఐ ఎన్ఆర్ఐ జిపిఏ చేయడం జరిగింది ., పని మొత్తం పూర్తయిన ప్రణీత్ కన్స్ట్రక్షన్ కి రిజిస్ట్రేషన్ చేయనందుకు నలుగురు ఎన్నారైలపై దుండిగల్ పిఎస్ లో కేసు నమోదు, ఈ విధంగా భూసంస్కరణల చట్టం 1973 ప్రకారం ప్రభుత్వానికి ఈ 14 సర్వే నెంబర్లలో 82 సీలింగ్ ఎకరాలు వచ్చిన మళ్లీ ప్రైవేటు వ్యక్తులకు 19 ఎకరాలు లబ్ది చేకూరే విధంగా ఔటర్ రింగ్ రోడ్ పంచాయతీ రోడ్లు 14 సర్వే నెంబర్లలో ప్రవేట్ వ్యక్తులకు లబ్ది చేకూరే విధంగా ఒక వైపే



కేటాయించడం ప్రవేట్ భూమి మాత్రం ప్రభుత్వానికి ఏమాత్రం కేటాయించలేదు. నిషేధిత జాబితాలో ఈ భూములను ప్రస్తుత కలెక్టర్ పెట్టిన నిర్మాణ పనుల కోసం కిర్బీ షీట్ ఫెన్సింగ్ వేసి పనులు చేయడం రెండు చెరువులు పల్లవోని కుంట, జమున కుంట ఆక్రమణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, సీలింగ్ భూమి 200 కోట్ల విలువైన సర్ప్లస్ సీలింగ్ ల్యాండ్ ప్రవేట్ వ్యక్తులకి అక్రమ మార్గంలో నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపులు చేయడంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని మరియు ప్రభుత్వ భూమిని స్వాధీనం 82 చేసుకోవాలని నిర్మాణ పనులను తక్షణమే



నిలిపివేయాలని మరియు ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూరే విధంగా ఉత్తర్వులు ఇచ్చిన ఎమ్మార్వో భూపాల్ పద్మప్రియ, ఆర్డిఓ మల్లయ్య, ఇప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఈ తతగా మొత్తం జరపడంలో కీలక పాత్ర వహించిన బిఆర్ఎస్ మంత్రి టిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాత్ర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సర్ప్లస్ సీలింగ్ ల్యాండ్ స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని ఈరోజు కలెక్టర్



కార్యాలయంలో ప్రజావాణి నందు ఆర్డిఓ హరి ప్రియ కు పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అమలేశ్వరి, శ్రీనివాస్, వినోద్, ఎల్ల స్వామి, మాధవరావు, వివిధ సంఘాల నాయకులుపాల్గొన్నారు.నైట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చే విధంగా మొదటి ప్రపోజల్ 01ప్రవేట్ వ్యక్తులకు లబ్ధి కోరే విధంగా ఆర్డీవో మల్లయ్య ఇచ్చిన చివరి ప్రొసీడింగ్.



## తెలంగాణ సీఎంని నివాసంలో కలిసిన నాయి బ్రాహ్మణ ఉద్యమ నాయకుడు పంబి శ్రీనివాస్

**కుత్బుల్లాపూర్, -మే 26:(నవభూమిప్రతినిధి)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం కలిసి నాయి బ్రాహ్మణ సమస్యలను వివరించిన నాయి బ్రాహ్మణ ఉద్యమ నాయకుడు పంబి శ్రీనివాస్ నాయి ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారికి సన్నితులైన మదన్ నాయి వారు సహకారంతో రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇతర కులస్తులు విచ్చలవిడిగా సెలూన్ బార్బర్ షాప్ పెట్టి నాయి బ్రాహ్మణుల కడుపు కొడుతున్నారు. సెలూన్ పెడుతున్న వారిని ఏమనలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం నుంచి ఏదైనా జీవో ఉందా అని తిరిగి మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. అనంతరం మదన్ నాయి నాయకత్వంలో త్వరలో ప్రత్యేక జీవ కోసం నాయి బ్రాహ్మణ చేస్తున్న తరుణంలో భాగస్వామ్ని అవుతానని ప్రత్యేక జీవో తేవాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు మదన్ నాయి అన్నారు. రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పక్షపాత ఆయన పరిపాలనలో కచ్చితంగా నాయి బ్రాహ్మణులకు అన్ని విధాలుగా ఆదుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

### ఆ పోటీలకు కోట్లల్లో ఖర్చు..

# మరి రైతుల సంగతేంటి?

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట-నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు.



చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం రూ.4 వేల కోట్లు ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టుకుని గుర్తించుకుంటున్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

## తెలంగాణలో

# ఉప ఎన్నికలు ఖాయం

**(1వపేజీ తరువాయి)**రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు.

పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.